BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. 384 OF 2022
Between:
M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam. ...Disputant
AND
S.Srinivas & Others ...Opponents
NOTICE
To
O-1 SAJJANAPU SRINIVAS, S/o. GANGARAM, H.No.3-1-89, Dubbawada, Metpally, Dist: Jagtial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on 18-04-2024 for your appearance.On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★I, KORANDLA SANDHYA RANI, D/o. Anantha Reddy, R/o. 5-24/10/3/D, Govindpalli, Jagityal, TS, have Changed My Name as AMIREDDY LAVANYA, W/o. Ramanja Reddy.
NT-328409
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కవిత అరెస్ట్ రాజకీయ కుట్రే

- ఇది బీజేపీ, కాంగ్రెస్ పన్నాగమే
- కేసు విచారణలో ఉండగానే అరెస్ట్ చేస్తారా..?
- కేసీఆర్‌ను నైతికంగా దెబ్బ తీసేందుకే దుర్మార్గపు చర్య
- మండిపడుతున్న ప్రజాస్వామికవాదులు, బీఆర్ఎస్ శ్రేణులు
- జగిత్యాలతోపాటు పలుచోట్ల నిరసనలు
- నేడు పెద్ద ఎత్తున ఆందోళనలు

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, నాయకులు

జగిత్యాల, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడంపై తెలంగాణవాదులు, బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహిస్తున్నారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికమని, రాజకీయ కుట్రలో భాగమని మండిపడుతున్నారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న తరుణంలో ఆమెను ఎలా అరెస్ట్ చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాదిన్నర కాలంగా కవితను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈడీ అధికారులకు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నా మహిళ అని కూడా చూడకుండా విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నారని, మహిళల హక్కులను కాలరాస్తున్నారని సుప్రీం కోర్టులో కవిత కేసు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ రోజు కేసు విచారణ జరుగాల్సి ఉందని, కవిత తరపు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో ఈ నెల 19కి వాయిదా పడిందని చెబుతున్నారు. ఇది విచారణ సాగుతుండగానే అరెస్ట్ చేయడం ఏంటని ప్రజాస్వామికవాదులు ప్రశ్నిస్తున్నారు. ఈ అరెస్ట్ సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని మరో పక్క న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక చోట కేసు నమోదై మరో చోట అరెస్ట్ జరిగినప్పుడు ట్రాన్సిట్ వారెంట్ పొంది అరెస్ట్ చేయాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పట్టించుకోకపోవడం పూర్తిగా అప్రజాస్వామికని ఖండిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు రోజే అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను నైతికంగా దెబ్బతీసే ప్రయత్నయని, ఇది అనైతికం, అక్రమమని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న నాయకురాలు కవితను కావాలనే వేధింపులకు గురి చేస్తున్నారని, శని, ఆదివారాలు సెలవు దినాలని తెలిసే శుక్రవారం ఉద్దేశ పూర్వకంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని మోదీ సర్కారు ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని, వాళ్లకు అనుకూలంగా లేని నేతలపై ఈడీ, సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతూ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నదని ధ్వజమెత్తారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ కుట్ర పన్ని అరెస్ట్ చేయించాయని విమర్శిస్తున్నారు. రాష్ట్రంలోని బీజేపీ నాయకుల కనుసన్నల్లోనే ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేశారని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకరించిందని ఆరోపిస్తున్నారు. అయినా అక్రమ కేసులు, అరెస్ట్‌లు తమకేమీ కొత్తకాదని, ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని స్పష్టం చేస్తున్నారు. అరెస్ట్‌ను ఖండిస్తూ శుక్రవారం రాత్రి జగిత్యాలతోపాటు పలుచోట్ల నిరసనలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు శనివారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు చేసేందుకు సిద్ధమయ్యారు. కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి పాల్గొననున్నారు.

ఆగ్రహజ్వాల

- జగిత్యాలలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా

జగిత్యాల/జగిత్యాల రూరల్, మార్చి 15: ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. శుక్రవారం రాత్రి జగిత్యాల జిల్లాకేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. ప్రధాని మోదీ చిత్రపటాన్ని దహనం చేసి నిరసన తెలిపారు. ఈడీ అధికారులు ట్రాన్సిట్ వారెంట్ ఇవ్వకుండా ఏ విధంగా అదుపులోకి తీసుకున్నారని ప్రశ్నించారు. ఆమెను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం కక్ష సాధింపు చర్యలు మానకుంటే ఉద్యమించి ఢిల్లీ కోటను బద్దలు కొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎంపీపీ ములాసపు లక్ష్మి, జడ్పీటీసీ సంగెపు మహేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు సమిండ్ల వాణి, పిట్ట ధర్మరాజు, బద్దం లత, కూతురు రాజేశ్, దేవేందర్ నాయక్, కూసరి అనిల్, నేతలు దావ సురేశ్, నక్క రవీందర్ రెడ్డి, బాలె శంకర్, ఆరీఫ్, సంకె మహేశ్, ఆనందరావు, కత్రోజు గిరి, సమిండ్ల శ్రీనివాస్, కచ్చు లత పాల్గొన్నారు.

ఇది దుర్మార్గపు చర్య

కోర్టులో కేసు విచారణ ఉండగా ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం దుర్మార్గం. రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ సర్కారు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది. బతుకమ్మతో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఆమెను రాజకీయంగా అణిచివేసేందుకే అరెస్ట్ చేసిన్రు. ఆమెను భేషరతుగా విడుదల చేయాలి. లేదంటే ఉద్యమించి ఢిల్లీ కోటను బద్దలు కొడతాం.

- దావ వసంత, జడ్పీ చైర్‌పర్సన్

అరెస్ట్ అమానుషం

ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం అమానుషం. మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కేసు విచారణలో ఉండగా కేంద్రం ఈ దుర్మార్గానికి ఒడిగట్టింది. రెండేళ్లుగా ఈ కేసు దర్యాప్తులో నాన్చివేత ధోరణి అవలంబించి, ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల ముందర రాజకీయ లబ్ధి కోసమే అరెస్ట్ చేశారు.

- కత్రోజు గిరి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు

బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేకే..

బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకే బీజేపీ కుట్రలు చేస్తున్నది. అందుకే ఈడీ, సీబీఐ ముసుగులో దాడులకు దిగుతున్నది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న తరుణంలో కవితను ఈడీ అరెస్ట్ చేయడం రాజకీయ కుట్రే. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని చెప్పడానికి కవిత అరెస్టే నిదర్శనం.

- తోట మల్లికార్జున్, కౌన్సిలర్.

ఎదురు తిరుగుతే బెదిరిస్తున్నది

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తున్నం. ఈడీ విచారణ పేరిట వచ్చి అదుపులోకి తీసుకోవడం ఎంత వరకు సమంజసం? బీజేపీ అనుకూలంగా ఉన్న రాజకీయ నాయకులను ఏమీ అనరు. వారికి ఎదురు తిరిగితే అరెస్టులతో బెదిరిస్తున్నది. ఇది ప్రజాస్వామ్యమా, బీజేపీ స్వామ్యమా?

- బాలె శంకర్, బీఆర్ఎస్ నాయకుడు

రాజకీయ లబ్ధి కోసమే..

పార్లమెంట్ ఎన్నికల వేళ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కైన్రు. రాజకీయ లబ్ధికోసమే కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేసిన్రు. ఎన్నికల వేళ ఇంతగా దిగజారడం దారుణం.

- లోక బాపురెడ్డి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ (కథలాపూర్)

మెట్‌పల్లి పాతబస్టాండ్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఎమ్మెల్సీ అరెస్టుపై నిరసన

మారుతీనగర్, మార్చి 15 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమె నివాసంలో ఐటీ, ఈడీలు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఖండించాయి. శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో బీఆర్ఎస్, జాగృతి, యూత్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెగ్యాం గ్రామ ముంపు బాధితులను ఆదుకోండి

- సీఎం రేవంత్‌రెడ్డికి ప్రభుత్వ విప్ వినతి

వెల్గటూర్, మార్చి 15: చెగ్యాం గ్రామ ముంపు నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిశారు. 126 ఇండ్ల నిర్వాసితులను ఆదుకోవడంతో పాటు, నియోజకవర్గంలో సాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రభుత్వ విప్ వెంట పీసీసీ సభ్యుడు శైలేందర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ తిరుపతి తదితరులు ఉన్నారు.

దిగువకు పసుపు ధరలు

మెట్‌పల్లి, మార్చి 15: కొద్ది రోజులుగా పరుగులు తీసిన పసుపు ధరలు మళ్లీ దిగువకు వస్తుండడం రైతులకు కొంత నిరాశను కలిగిస్తున్నది. శుక్రవారం మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో పసుపు కాడికి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.15,451, కనిష్ఠంగా రూ.5 వేలు, గోళకు గరిష్ఠంగా రూ. 13,811, కనిష్ఠంగా రూ.4 వేలు, పసుపు చూరకు గరిష్ఠంగా రూ.12,111, కనిష్ఠంగా రూ.5,005 ధర పలికింది. ఐదు రోజులుగా క్వింటాల్ కాడి రకం పసుపునకు గరిష్ఠంగా రూ.16 వేలకు పైగా ధర పలికింది. ఈ నెల 13న గరిష్ఠంగా రూ. 17,505 పలకడం విశేషం. రెండు రోజులకే మళ్లీ ధరలు దిగువకు వస్తుండడంతో పసుపు విక్రయించేందుకు సిద్ధమవుతున్న రైతుల్లో, ఇప్పటికే పసుపు కొనుగోలు చేసిన ట్రేడర్లలో ఆందోళన వ్యక్తమవుతున్నది. కాగా మెట్‌పల్లి మార్కెట్‌లో ఇప్పటి వరకు 13,395 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జగిత్యాల, మార్చి 15: పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులకు సూచించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను ఎలాంటి సమస్యలు లేకుండా, సమన్వయంతో నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. ప్రతీ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఈవో జగన్ మోహన్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా

సారంగాపూర్/పెగడపల్లి/మేడిపల్లి, మార్చి15: సారంగపూర్ మండలం రేచపల్లి, అర్పపల్లి, బీర్‌పూర్ మండలం రేకులపల్లి, మేడిపల్లి మండలం కొండాపూర్, పెగడపల్లి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ్ పక్వాడా కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం నిర్వహించారు. పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, మూడు నెలలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పోషకాహారంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు చేయడం హేయమైన చర్య

మల్లాపూర్, మార్చి 15: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడం హేయమైన చర్య అని భారత జాగృతి యువజన జిల్లా మాజీ అధ్యక్షుడు గనవేణి మల్లేశ్‌యాదవ్ ఖండించారు. మల్లాపూర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు తుది తీర్పు రాకముందే ఎమ్మెల్సీ కవిత ఇంట్లో ఈడీ, ఐటీ దాడులు చేసి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను అణచివేయాలనే కుట్రతో బీజేపీ, కాంగ్రెస్ కలిసి ఇలా దుర్మార్గపు చర్యలకు దిగుతున్నారని మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధిపొందాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

డ్రైవర్ కుటుంబానికి సాయం

- కారుణ్య నియామకం కింద అతడి భార్యకు జాబ్

నియామక పత్రాన్ని అందిస్తున్న దావ వసంత

జగిత్యాల, మార్చి 15: జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ దావ వసంత వద్ద డ్రైవర్‌గా పని చేసిన మోహిజ్ ఇటీవల ప్రమాద వశాత్తు మరణించాడు. చైర్‌పర్సన్‌తోపాటు జడ్పీ సీఈవో, డిప్యూటీ సీఈవో, జిల్లా పరిషత్ ఉద్యోగుల సహకారంతో బాధిత కుటుంబానికి శుక్రవారం కార్యాలయంలో రూ.3లక్షల ఆర్థిక సాయం అందించారు. అలాగే మోహిజ్ భార్య విద్యార్హత ఆధారంగా ఆఫీస్ సబ్‌ఆర్డినేటర్‌గా నియమించి, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జడ్పీ చైర్‌పర్సన్ అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, డిప్యూటీ సీఈవో రఘువరణ్, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎంకు ఆహ్వానం

ధర్మపురి, మార్చి 15: ఈ నెల 20 నుంచి ఏప్రిల్ 1వరకు జరిగే ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని సీఎం రేవంత్‌రెడ్డికి శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఈవో శ్రీనివాస్, సిబ్బంది ముఖ్యమంత్రిని కలిసి స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

రేణుకా ఎల్లమ్మ పట్నాలకు రండి..

వెల్గటూర్, మార్చి 15: రేణుకాఎల్లమ్మ తల్లి కల్యాణం, పట్నాల పూజ కార్యక్రమానికి హాజరు కావాలని మాజీ మంత్రి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గీత కార్మిక సహకార సంఘం సభ్యులు కోరారు. శుక్రవారం కొప్పులకు ఆహ్వానపత్రికను అందజేయడంతో పాటు ఆయనను ఘనంగా సన్మానించారు. ఎండపెల్లి మండలం కొత్త పేటలో ఈనెల 22 నుంచి 27వరకు రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణం, పట్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షుడు రాములు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట: ప్రభుత్వ విప్

కథలాపూర్/మేడిపల్లి, మార్చి 15: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కథలాపూర్ మండలం దుంపేటలో లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని, రెడ్డి సంఘం భవనంలో ఏర్పాటు చేసిన బోరుబావిని ప్రారంభించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు దివ్యశ్రీ, శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కాగా రాష్ట్ర దూప దీప నైవేద్య అర్చకుల సమస్యలపై విప్‌నకు వినతిపత్రం అందించారు. మేడిపల్లిలోలోయాదవుల ఆత్మీయ సమ్మేళనంలో విప్ పాల్గొన్నారు.

నార్కొటిక్స్ అధికారుల అదుపులో ఈఎన్టీ డాక్టర్

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 15: జగిత్యాల జిల్లాకేంద్రంలో ఓ ఈఎన్టీ డాక్టర్‌ను నార్కోటిక్స్ బ్యూరో, డ్రగ్స్ కంట్రోల్ అధికారులు శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలో ఈఎన్టీ దవాఖానను నిర్వహిస్తున్న వైద్యుడు మధుసూదన్ శస్త్ర చికిత్సల సమయంలో రోగులకు మత్తు కోసం వినియోగించే నార్కొటిక్స్ డ్రగ్స్‌ను దుర్వినియోగం చేశాడనే అభియోగాలు రావడంతో నార్కోటిక్స్ బ్యూరో హైదరాబాద్ అధికారులు, జగిత్యాల డ్రగ్ ఇన్‌స్పెక్టర్, పోలీసులు సంయుక్తంగా జగిత్యాలలోని సదరు దవాఖాన భవనంలో అదుపులోకి తీసుకున్నారు. జగిత్యాల, హైదరాబాద్‌లోని వైద్యుడి నివాసాల్లో శుక్రవారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. మార్ఫిన్, పెంటనైల్ అనే డ్రగ్స్‌ను వైద్యుడు దుర్వినియోగం చేసినట్లు తేలడంతో నార్కొటిక్స్ బ్యూరో అధికారులు హైదరాబాద్ తీసుకెళ్లారు. ఈ విషయమై జగిత్యాల డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్‌ను స్పందన కోరగా అరెస్ట్ విషయాన్ని ధ్రువీకరించారు.

HDFC BANK HDFCబ్యాంక్ లిమిటెడ్
We understand your world
డి.నం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్స్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్ - 500 016. మొబైల్: +91-9010878625.
లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ HDFC బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన వినియోగదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వివరాలు దిగువ ఇవ్వబడినవి:

వినియోగదారు పేరు	13(2) నోటీసు తేది	నోటీసు మొత్తం
టీకోటి బాలకిషన్	13/07/23	రూ. 21,07,788/- (ఇరవై ఒక్క లక్షల ఏడు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)

స్థిరాస్తుల వివరణ: 1) తెలంగాణ, కరీంనగర్ జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల టౌన్, శివనగర్ వద్ద గల 130.20 చదరపు మీటర్లకు సమానమైన 155.00 చదరపు గజాల విస్తీర్ణపు భూమి, నం. 12-7-86 గల గ్రౌండ్ & మొదటి అంతస్తు కలిగిన ఆర్‌సిసి నివాసిత ఇల్లు (ప్లింత్ ఏరియా 669 చదరపు అడుగులు) యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయుట ద్వారా తనఖా చేయబడినది. సరిహద్దులు: తూర్పు: 21' వెడల్పు రోడ్డు, పశ్చిమం: సిహెచ్. శ్రీనివాస్ ఇల్లు నం. 12-7-93, ఉత్తరం: 17' వెడల్పు రోడ్డు, దక్షిణం: బింగి అంబదాస్ ఇల్లు నం. 12-7-76.

మొహమ్మద్ వహీద్	22/07/23	రూ. 34,36,201/- (ముప్పై నాలుగు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల ఒక్క రూపాయలు మాత్రమే)

స్థిరాస్తుల వివరణ: 1) తెలంగాణ, జగిత్యాల జిల్లా, జగిత్యాల టౌన్, ఇస్లాంపూర వద్ద గల సర్వే నం. 1417/బి లోని 330 చదరపు గజాలు లేదా 277.2 చదరపు మీటర్ల విస్తీర్ణపు భూమి, ఇంటి నం. 4-3-180 గల ఆర్‌సిసి ఇల్లు యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయుట ద్వారా తనఖా చేయబడినది. సరిహద్దులు: తూర్పు: ఆశాలు భూమి, పశ్చిమం: కె. నారాయణ భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పి. ఎల్లయ్య భూమి.

శ్రీ తిరుమల ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహించు దాని యజమాని: బీరెల్లి గురువయ్య	24/07/23	రూ. 15,47,771/- (పదిహేను లక్షల నలభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)

స్థిరాస్తుల వివరణ: 1) తెలంగాణ, జగిత్యాల జిల్లా, జగిత్యాల మున్సిపాలిటీ, జగిత్యాల టౌన్ & మండలం, పురానిపేట్ వద్ద గల 152 చదరపు మీటర్లు దా 127.81 చదరపు మీటర్ల విస్తీర్ణపు భూమిలో 293 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నం. 3-3-74 గల ఆర్‌సిసి ఇల్లు యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయుట ద్వారా తనఖా చేయబడినది. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: వి. సత్యనారాయణ ఇల్లు (ఇంటి నం. 3-3-101), ఉత్తరం: న్యాలం వజ్ర ఇల్లు (ఇంటి నం. 3-3-74/1), దక్షిణం: కొండూరి శివయ్య ఇల్లు (ఇం.నం. 3-3-73/1)

యునైటెడ్ మోటార్స్, ప్రాతినిధ్యం వహించు దాని అధీకృత సంతకందారు: శ్రీ మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్ బషీర్	13/07/23	రూ. 44,82,844/- (నలభై నాలుగు లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తుల వివరణ: 1) తెలంగాణ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల, కరీంనగర్ జిల్లా అధికార పరిధిలోని, జగిత్యాల టౌన్ & జిల్లా, మసీదు దగ్గర, ఇస్లాంపూర వద్ద గల 340.40 చదరపు గజాలు లేదా 265.24 చదరపు మీటర్ల విస్తీర్ణపు భూమి మొతంలో సర్వే నం. 1423/A, ఇం.నం. 4-3-227/7 గల గ్రౌండ్ &1వ అంతస్తు కలిగిన ఆర్‌సిసి నివాసిత ఇల్లు యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయుట ద్వారా తనఖా చేయబడినది. సరిహద్దులు: తూర్పు: మసూం అలీ ప్లాట్, పశ్చిమం: సాజిద్ ఖాన్ స్థలం, ఉత్తరం: 21 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: IVth క్లాస్ ఎంప్లాయీస్ ఫ్లాట్స్.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్‌తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పైన వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు 13 మార్చి 2024న లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
తేది: 13/03/2024
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి,
HDFC బ్యాంక్